RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 మంగళవారం05 నవంబర్2024

Digital Edition


## విమర్శలను మేం పట్టించుకోం.





మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. స్టాలిన్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు.అయితే, విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్‌తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూనెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలనునెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసినవాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనేఅమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో విజయ్పైస్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించేవారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దానిగురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం.వారిని మాధానాలిచ్చి మా సమాయన్ని వృథాచేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసంపనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించిఆలోచించాలని వారికి నేను వినమ్రంగాచెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.

## గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చాము



మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ రాష్ట్రంలో గెలుపుపై ఇప్పటికే నమ్మకం కలిగిందని విశ్వాసం వ్యక్తం చేశారు.జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలపోలింగ్కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలోని ఛాయ్బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు.ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగానికి ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను" అని ప్రధాని మోదీ అన్నారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు.



## కేంద్ర మంత్రులకు సవాల్..

మన సాక్షి గొంతుక డెస్క్ మోదీ కేబినెట్లోని మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనం చేకూర్చలేదన్నారు. వారిలో తెలంగాణ డీఎన్ఏ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం చాలా చేసిందంటూ చెబుతున్న కేంద్ర మంత్రులు ఇద్దరికీ ఈ సందర్భంగా బహిరంగ సవాల్ విసిరారు. అందుకోసం అమర వీరు స్తూపం వద్ద చర్చకు వస్తారా? అంటూ కేంద్ర మంత్రులకు ఈ సందర్భ:గా మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.తెలంగాణలోని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. సోమవా గాంధీభవన్లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి మోదీ కేబినెట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు.తెలంగాణకు గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు.

## ఈ నెల 8న సీఎం పాదయాత్ర

మన సాక్షి గొంతుక డెస్క్ ఈ నెల 8న తన పుట్టిన రోజు సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు.ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. మంత్రి కోమటిరెడ్డితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు చర్చించారు.నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఖజానాకు అదనపు నిధుల సమీకరణపై సమావేశంలో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో ఉపసంఘం చర్చలు సాగాయి.అనంతరం వైటీడీఏ , జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం క రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు సీఎం. తరువాత మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షించనున్నారు.



### ధాన్యం కొనుగోలు చేయాలని తహసీల్దార్ కి వినతి పత్రం

## రైతుల పంటను తక్షణం కొనుగోలు చేయాలి..

### అన్ని రకాల సన్న వడ్లకు క్వింటాలుకు మద్దతు ధరతో పాటు రూ.500 అదనంగా చెల్లించాలి..

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి



మల్యాల మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించిన నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కు లేకుండా పోయిందని. పలు గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలనే ప్రారంభించని దుస్థితి ఉంది. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి ఉంది.ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్నీ వడ్ల కుప్పలతో నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు.. వాతావరణ పరిస్థితులు బాగా లేక, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయింది. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు, కొర్రీలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలని బిజెపి మండల శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము. పంట కొనుగోళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, వడ్ల కొనుగోళ్ల ను తక్షణం ప్రారంభించాలని,అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని బిజెపి మండల పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బోట్ల ప్రసాద్. గాజుల మల్లేశం. సంఘని రవి. నులుగో%శీ%ద సురేష్. కెల్లేటి రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. అవదుర్తి రమ. మల్లేశం యాదవ్. లక్ష్మారెడ్డి. జనగం రాములు. ముకుంద గంగాధర్. కొణిదెల రాజన్న. లక్ష్మారెడ్డి. గడ్డం చిన్న మల్లేశం. సంకుర్తి తిరుపతి. సామ మైపాల్ రెడ్డి. చిలువేని నవీన్. పొన్న మల్లేశం గౌడ్. రుత్త కిషన్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గ, నిడమానూరు మండలం న్యూస్ : 16 నవంబర్ 2024 న నిడమనూరులోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సిపిఎం పార్టీ 8వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు కోరారు. సోమవారం నిడమనూరులో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.గత మూడు సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయాలని. లేకుంటే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో నిర్వహించే ఇందిరమ్మ కమిటీలలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండేటి సామంతు,తోటపల్లి బాల నారాయణ, వింజమూరు శివ, వింజమూరి పుల్లయ్య,కొండేటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయి కృష్ణ కాలనీ విద్యుత్ సమస్యల పైన ఎస్సీ కి వినతి పత్రం అందజేసిన సామాజికవేత బోరాడి బాలకృష్ణ







మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

రామంతపూర్ సాయి కృష్ణ కాలనీ లో విద్యుత్ సమస్యల వెంటనే పరిష్కరించాలి

1. సాయి కృష్ణ కాలనీలో విరిగిన కరెంటు స్తంభాన్ని మార్చాలి.
2. సాయి కృష్ణ కాలనీ లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు అవసరం.

రామంతపూర్ సాయి కృష్ణ కాలనీ ప్రజలు తీవ్ర విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆదివారం విద్యుత్ ఎస్ఈ, డిఈ, ఏఈ గారికి విద్యుత్ సమస్యల గురించి చర్చించి , ముఖ్యంగా విద్యుత్ త్రీఫేస్ కరెంట్ సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ గారికి వినతి పత్రం అందించడం జరిగింది

సాయి కృష్ణ కాలనీలో కరెంట్, వోల్టేజ్ తేడాల కారణంగా రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాలు దెబ్బతింటున్నాయని, విద్యుత్ తీగలు నివాసాలకు అతి దగ్గరగా ఉండటం వలన ప్రాణపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలపడం జరిగింది. ప్రత్యేకంగా, ఇంటి పైనుంచి విద్యుత్ వైర్ ఉండడం అదేవిధంగా ఇంటి దగ్గర ఉన్న కరెంటు పోల్ విరిగిపోయి ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నాయి, ఇది ప్రమాదానికి దారితీయవచ్చు.అదే విధంగా, సాయి కృష్ణ కాలనీలో ముఖ్యమైన సమస్య విద్యుత్ కొనసాగుతున్నాయని చెప్పడం జరిగింది. సాయి కృష్ణ కాలనీలో దాదాపు 20 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ వైర్లు ఉన్న పురాతన విద్యుత్ వైర్లు లోవల్టేజ్ సమస్యలకు దారితీయవుతున్నాయి. అందుకే నూతన వైరింగ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందికాలనీలో 10 కొత్త కరెంటు పోల్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా, . ప్రజల భద్రతను దృష్టిలో విద్యుత్ అధికారులు త్రీఫేస్ కరెంటు కొత్త వైర్లు వేయాలని కోరడం జరిగింది విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగింది. కాలనీవాసులు, సంతోష్ కుమార్ నాగరాజు.రఫీక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితేఅరెస్టులా ?

### జిల్లా మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 04: గ్రామాల్లోని సర్పంచులు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అడిగితే రేవంత్ సర్కార్ అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదు అని బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు మరియు సర్పంచుల సంఘం జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయం ఆవరణలో సోమవారం నిరసన దీక్షకు సర్పంచులు వెళతారనే భయంతో ముందస్తు అరెస్టులు చేయడం అవివేకం అని రాజేష్ ధ్వజమెత్తారు.సర్పంచుల న్యాయమైన పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చెపడతామని హెచ్చరించారు. సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ, ఆర్థికంగా నష్టపోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని రాజేష్ హెచ్చరించారు.అరెస్టయిన వారిలో కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిడుగు సంధయ్య, వనతడుపుల అంజయ్య, చెప్యాల నర్సయ్య,దుంపల రాజ నర్సయ్య, నూతిపెల్లి ముత్తయ్య తదితరులు ఉన్నారు.

## అంతక్రియలు అనంతరం ఆత్మబంధు కార్యక్రమం చేపట్టి మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి





మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం

నాగార్జునసాగర్ నియోజకవర్గం నేనున్నానంటూ

భరోసా నిస్తూ అండగా వుంటా అన్ని విధాలా ఆదుకుంటా అంటూ. అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు (భోజనాలు) పంపిస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డిపాండురంగారెడ్డి నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల గ్రామాల్లో నివసించే

1.మాతంగి సైదులు, నిడమనూరు మండలం, ఎర్రబెల్లి గ్రామం.
2.ఉర్లగుంట నర్సయ్య ,త్రిపురారం మండలం,అంజన పల్లి గ్రామం.

పైన పేర్కొన్న వారు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియగానే ఆ కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబందు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది.దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల హర్షనీయం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్) మండలం సదర్ పండుగను రాష్ట్ర పండుగ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల మండల యాదవ సంఘం నాయకులు హర్షనీయం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్,హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవులు సంస్కృతి సంప్రదాయపరంగా ఎంతో ఉత్సాహంగా సదర్ పండుగను నిర్వహిస్తారన్నారు.సదర్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షనీయమన్నారు.సదర్ పండుగను యాదవులు గ్రామ గ్రామాన ఆనవాయితీతో కొనసాగిస్తారన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మండల కాంగ్రెస్ నాయకులు బద్దెల వెంకన్న యాదవ్,సురిగే లింగయ్య యాదవ్,బత్తుల సత్యానారాయణ,ఆకెనబోయిన రవి శంకర్,అక్రమ్,వల్లపు నాగరాజు, వల్లపు నరేష్,బత్తుల శ్రీను యాదవ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# అన్నదాతలకు ఇబ్బందులు కలిగిస్తేఉద్యమిస్తాం

# వెంటనే వడ్లను కొనుగోలు చేయాలి

## టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్

**మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 04:**



కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కి అన్నదాతలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.ప్రభుత్వ%శీ% కొనుగోలు కేంద్రాలను నెల రోజుల క్రింద ప్రారంభించిన ఇప్పటివరకు ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతలకు అనేక కష్టాలు వచ్చాయన్నారు.రుణమాఫీ,రైతు బంధు సక్రమంగా అందించకుండా మాయ మాటలు చెబుతూ రేవంత్ రెడ్డి సర్కార్ కాలం వెళ్లదీస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట, మంత్రులు మరో మాట చెప్పుతూ ప్రజలను మాటల గారడీతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ను దేవుడు ఎరుగు కానీ, పండించిన పంటను కొనుగోలు చేయకుండా రోజులు గడుపుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలు వరి ధాన్యాన్ని పోసి నెల రోజులు గడుస్తున్న ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్నదాతల అభివృద్ధి కోసం ఉద్యమిస్తుందని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి అన్నదాతలకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# కుటుంబ సర్వే శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున**






సాగర్నియోజకవర్గం నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ 4 నవంబర్.2024 న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ ,కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించుటలో భాగంగా టీచర్లను, ఆర్ .పి లను ఎన్యుమరేటర్లగా నియమించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణా కేంద్రాన్ని పర్యవేక్షించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి .ఇట్టి కార్యక్రమంలో డి .ఈ .ఓ బి. బిక్షపతి మున్సిపల్ కమిషనర్ యమ్.రామదుర్గారెడ్డి గటీ .పి .ఓ వి .సోమయ్య గారు మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ మరియు మున్సిపల్ కార్యాల సిబ్బంది మొత్తం పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు హేయనీయం

## హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని

# చంద్రశేఖర్ యాదవ్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్) మండలం న్యూస్ :



అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు హేయనీయమైన చర్యని వెంటనే ఆయన వ్యాఖ్యలు వెనకకు తీసుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సదర్ పండుగను రాష్ట్ర పండుగ చేసినందుకు సోమవారం మండల కేంద్రంలో యాదవులతో కలిసి అభినందన సమావేశాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మంచి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తూన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు శోచనియమన్నారు.ఆదివారం మిర్యాలగూడలో జరిగిన బీసీ గర్జన సభలో అధికార పార్టీ నాయకులను విమర్శించిన తీరు సరైంది కాదన్నారు.ఆయన గెలుపు కోసం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు అప్పుల పాలయ్యారన్నారు.ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ చేసి వదిలేసి వెళితే ఇక్కడి కార్యకర్తలు చమటోడ్చి ఓట్లు వేయించడానికి అహర్నిశలు కష్టపడ్డారన్నారు.ఆరు నెలలలోనే కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అభాసుపాలు చేసే విధంగా విమర్శించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు,జిల్లా అధికార పార్టీ నాయకులను సామాజిక వర్గాల పరంగా విభజించి ఆయన చేసిన వ్యాఖ్యలు సరైన రీతిలో లేవన్నారు.బీసీలు ఐక్యతగా ఉండాలని సూచించారు.తీన్మార్ మల్లన్న మాట్లాడిన విధానం వల్ల బీసీలు నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలు కుక్క తోకను పట్టుకొని గోదారి ఈదినట్లు ఉందన్నారు.వ్యాపార కేంద్రంగా ఉన్న మిర్యాలగూడలో బిసి సభ పెట్టడానికి కారణమేమిటో బిసి లు తెలుసుకోవాలన్నారు.ఆరు నెల్లో ఆయన బీసీలకు చేసిన సామాజిక కార్యక్రమాలు ఏమిటో తెలపాలన్నారు.త్రిపురారం మండలంలో బీసీ బిడ్డకు ఆపద వస్తే స్థానిక ఎంపీ అరకోటి రూపాయలు అందించి ప్రాణాలు కాపాడారన్నారు.అధికార పార్టీ నాయకుల పట్ల దుర్భాషలాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాటలను కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నామన్నారు.వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పగడాల సైదులు యాదవ్,బద్దెల వెంకన్న యాదవ్, సూరిగే లింగయ్య యాదవ్,అక్రం ,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి క్రీడలకు అర్హత సాధించిన మాదాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని రసజ్ఞ




మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 04: సోమవారం (ఈ రోజు) కరీంనగర్ లో జరుగుచున్న ఉమ్మడి కరీంనగర్ జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని బత్తికి రసజ్ఞ, హైజంప్ 17 సంవత్సరాల విభాగంలో రెండవ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొనుటకు అర్హత సాధించినది.దీని పట్ల ప్రధానోపాధ్యాయులు కంటాల నవీన్,వ్యాయామ ఉపాధ్యాయుడు బందెల శ్రీనివాస్, ఉపాధ్యాయ

బృందం, తోటి విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి రసజ్ఞను అభినందించినారు.

# చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు రోడ్డు ను వెంటనే బాగు చేయించాలని,

మన సాక్షి గొంతుక / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మణుగూరు నుండి టీ కొత్తగూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని, ఎమ్మెల్యే కు, మణుగూరు ఆర్టీసీ డిఎం కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా వినతి. చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు రోడ్డును వెంటనే బాగు చేయించాలని, మణుగూరు నుండి టీ కొత్తగూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయ%శీ%.వెంకటేశ్వర్లు గారికి, మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి సోమవారం వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందామణుగూరు డివిజన్ కార్యదర్శి, ఆర్ మధుసూదన్ రెడ్డి, డివిజన్ నాయకులు చెట్టుపెల్లి. నాగేశ్వరరావు మాట్లాడుతూ చేగర్శల నుండి టీ కొత్తగూడెం వరకు రోడ్డు అధ్వానంగా తయారై ఆ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి కూడా అధ్వానంగా తయారై ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ ఆ ప్రాంతం గుండా ప్రజలు ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. దీనికి ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ఈ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా తగిన చరతీసుకుంటానని హామీ ఇచ్చారు అని అన్నారు. అదేవిధంగా టీ కొత్తగూడెం, భీమవ, అక్కినపల్లి మల్లారం తదితర గ్రామాల నుండి ప్రతిరోజు మణుగూరు కు వివిధ అవసరాల రీత్యా ప్రజలు వెళుతుంటారని, వీరికి సరైన రవాణా సౌకర్యం లేదని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మణుగూరు నుండి టీ కొత్తగూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించి వారి ఇబ్బందులను తొలగించాలని మణుగూరు ఆర్టిసి డిఎం గారిని కోరడయి. దీనిపై డిఎం గారు స్పందిస్తూ డిపోలో బస్సుల కొరత, సిబ్బంది కొరత ఉండటం వలన కొంత ఇబ్బంది పడుతున్నామని, మీ యొక్క సమస్యను ఆర్ఎం గారి దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించినప్పటి నుండి, ఆర్టీసీ బస్సుల్లో విపరీతమైన రద్దీ పెరిగిందన్నారు. పథకం మంచిదే అయినప్పటికీ, పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల సంఖ్యను ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనికి తోడు గత 13 సంవత్సరాల నుండి ఆర్టీసీలో సిబ్బంది నియామకం లేకపోవడం వలన, ఉన్న సిబ్బంది ప్రతి సంవత్సరం కొంతమంది కావడం వలన ఆర్టీసీ డిపోల్లో సిబ్బంది కొరత ఏర్పడి, ఉన్న బస్సులను కూడా సరిగా తిప్పలేని దౌర్భాగ్యం పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, తగినన్ని కొత్త బస్సులను ఏర్పాటు చేసి, తగినంత మంది సిబ్బందిని నియమించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రానున్న కాలంలో ప్రజలు తగిన విధంగా స్పందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రసాదు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాకఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామంలో వ్యవసాయ మార్కెట్లో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ




పాయం వెంకటేశ్వర్లు వ మాట్లాడుతూ సీసీఐ కేంద్రాన్ని మీ అందరి సమక్షంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని రైతు సోదరులకు 2024,25 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర కింటాకు 7521 రూపాయి కేటాయించడం జరిగిందని ఆ మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రైతులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టకుండా రైతును సంతోషంగా పండించినటువంటి పత్తిని సిసిఐ కేంద్రం వారు ఒప్పుకునే విధంగా వెసులుపాటు ఉండాలని రైతుల పక్ష విపేక్షత చూపొద్దని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.



మన సాక్షి గొంతుక రాయికల్ నవంబర్ 04:రాయికల్ మండలంలోని మహితాపూర్ మరియు రామాజీపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు.అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎమ్మార్వో ఖయ్యూం మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ నర్సాపూర్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు

మన సాక్షి గొంతుక మెదక్ మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో 50 లక్షల రూపాయలతో నూతనంగా 5 బెడ్స్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఆధునిక డయాలసిస్ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎన్ సి డి సెంటర్ (నాన్ కమ్యూనికేబుల్ డీసెస్) ను , అత్యవసర సేవలు అందించేందుకు ప్రత్యేక విభాగాన్ని, ట్రామా సెంటర్ లను మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్యులకు ఉచితంగా, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను, డాక్టర్లను, సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డి ఎన్ హెచ్ ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుజన, ఆస్పత్రి సూపరి%శీ%టె%శీ%డెంట్ పావని, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంఏడాది కాలంగా అడిగిన పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవటంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, పెండింగ్ బిల్లులని వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయటం సరికాదు అని బచ్చన్నపేట మండలంలోని మాజీ సర్పంచులు అన్నారు . అరెస్టు చేయడం కాదు రావాల్సిన పెండింగ్ బిల్లులని కూడ జాప్యం లేకుండా విడుదల చెయ్యాలి అని వారు కోరారు. అరెస్టులతో మా పోరాటం ఆపలేరు అని అన్నారు. బచ్చన్నపేట మండల సర్పంచ్లు నరెట్ల బాల్ రెడ్డి ,వడ్డేపల్లి మల్లారెడ్డి ,ముసిని రాజు గౌడ్ ,శివరాత్రి రాజనర్సు , మహమ్మద్ ఆజాం, కోనేటి స్వామి పర్వతం మధు ప్రసాద్, ఉన్నారు.




# కాలువ పడి తండ్రి కొడుకు మృతి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం




నల్గొండ జిల్లా కనగల్లు మండలము, గ్రామం శాబ్దుల్లాపురానికి చెందిన, సురవరం దామోదర్ వారి కుమారుడు ఫణీంద్ర వర్మ కాలువలో పడిపోయి తండ్రి, కొడుకు కొట్టుకపోయి మృతి చెందిన సందర్భంగా"వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైంది. కనగల్ మండలంలో , శాబ్దులాపురం గ్రామపంచాయతీ పరిధిలో దామోదర్ నికాసైన కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కోసం పనిచేశాడు. కావున కనగల్ మండల నాయకులు మరియు కార్యకర్తలు, నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ,పార్టీ చిన్న పెద్ద నాయకులంతా తమకు తోచిన సహాయం చేయవలసిందిగా మనవి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం పంపించి వారి కుటుంబానికి అండగా నిలబడధాము

ఫోన్ పే గూగుల్ పే
నెంబర్ కారింగు నరేష్.
7893193544

## ఎం.బీ.బీ.ఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

మన సాక్షి గొంతుక జగిత్యాల నవంబర్ 04:
సోమవారం రోజున స్థానిక మెడికల్ కాలేజీలో ఎం.బీ.బీ.ఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్గా మారడం అనేది చిన్న విషయం కాదని, ఎంతో కృషి, పట్టుదల ఉంటే కానీ ఇక్కడివరకు రాలేరని దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా వైద్యులుగా మారిన తర్వాత వైద్య సేవలు అందించాలంటే ముందుగా నిస్సహాయత, మానవతా దృక్పథం యొక్క విలువలు తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ , ఎక్సలెన్స్ సర్టిఫికెట్లను కలెక్టర్ ప్రధానం చేశారు. ముందుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఖాద్రి మాట్లాడుతూ కళాశాల సౌకర్యాలను వివరించి విద్యార్థుల ప్రతిభను గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

## టీజేఏ వ్యవస్థాపకులు ఎన్.యు.జె (ఐ) మాజీ జాతీయ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా







సూర్యాపేట జిల్లా బ్యూరో మన సాక్షి గొంతుక నవంబర్ 04సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉర్దూఘర్ అండ్ షాదీఖానాలో సోమవారం తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్(టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని టీజేఏ అధ్యక్షులు రమణారావు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోనికి విచ్చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులను సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని అక్రిడేషన్ కమిటీలో టీజేఏ ఉండాలని యూనియన్లతో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు టీజేఏ అండగా ఉంటుందని రాష్ట్ర కమిటీని కోరారు అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీజేఏ వ్యవస్థాపకులు ఎన్.యు.జె (ఐ) మాజీ జాతీయ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు ఉప్పల లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ రాజేంద్రనాథ్ ,ఉపాధ్యక్షులు సిహెచ్ నీలకంఠం, ఖాసిం, కోశాధికారి ఖలీల్ అహ్మద్, రఫీ ఘోరీ,టీజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శేఖర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగస్వామి లతో కలిసి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో గత తెలంగాణ ప్రభుత్వంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ను 33 జిల్లాలలో చోటు లేకుండా జాతీయ పార్టీల పేరున పక్కన పెట్టారని కానీ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్రంలో ఉన్న అసోసియేషన్లను మించి జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగి ఉందన్నారు. రానున్న అక్రిడేషన్ కమిటీలలో టీజేఏ ఉండేలా సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించడం జరిగిందని రానున్న రోజులలో ప్రతి జిల్లాలో అక్రిడేషన్ కమిటీలలో టీజేఏ ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంఘాలు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు పొంది కొనసాగుతున్నాయని వాటిలో మనది కూడా ఒకటని ప్రతి ఒక్క జర్నలిస్టు సగర్వంగా యూనియన్ లో పనిచేయవచ్చు అన్నారు జర్నలిస్ట్ అనే వ్యక్తి బెదిరింపులకు పాల్పడవద్దని అలా బెదిరించి వసూలు చేసే వారి పక్షాన టీజేఏ నిలవదని కూడా తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో ఎక్కడి జర్నలిస్టుల కైనా ఏ సంఘమైన ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అత్యున్నత వైద్యం అందేలా చూస్తానని యూనియన్లకు సంబంధం లేకుండా టీజేఏ స్పందించాలన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు సైదా ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి, షేక్ మగ్బుల్ పాషా, కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బయ్యారపు రవీంద్ర, భీమ పంగు వెంకటేశ్వర్లు,నాగేంద్ర చారి, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.